
ర్చి వుంటాయి. అద్దాలవల్ల వచ్చే పోయే కార్లు లారీలు. బస్సులు మొదలైనవి డ్రైవ్‌చేసే వారికి స్పష్టంగా కనిపిస్తాయి. అందువల్ల హారన్ వేసే అవసరంగాని ఏక్సిడెంట్లు జరిగే అవకాశంగాని వుండదు. ఎంత ట్రాఫిక్ వున్నప్పటికి ప్రయాణాలు సునాయాసంగా సాగుతాయి. మన ఇండియాలో కూడా ఇలాటి మంచి ఏర్పాట్లుంటే డ్రైవర్లకు సౌకర్యంగావుండి ఏక్సిడెంట్లు తగ్గుతాయి. మా గ్రూపులో వచ్చిన తెలుగువారిలో శ్రీ కృష్ణంరాజు గారు, రఘురామయ్య గారు కూడా బస్సులోని గైడ్సుతో పోటీగా సరదాగా పాటలు పాడుతుండే వారు.

ఒసాకాలోని టెలివిజన్ స్టేషన్‌కు వెళ్ళాం. ఒకరోజు టెలివిజన్ సెట్టును గురించి అక్కడ పనిచేసే ఆడపిల్లలు వివరించి చెపుతూంటే అంతచిన్న వయసులో ఎంత విజ్ఞానం సంపాదించేరు అని ఆశ్చర్యపోయాం. అప్పటి ప్రోగ్రాం ఒక కామెడీ డ్రామా. డాన్సులు చూచాము అక్కడ. జపానులోని గ్రాడ్యుయేట్సు కూడ ఇంగ్లీషు చదవడం వ్రాయడమే గాని మాట్లాడటం అంతగారాదు. మాట్లాడినా వారి ఉచ్చారణ మనకు బాగా అర్థం కాదు

ఆరోగ్య విషయాల్లో వారు తీసుకునే శ్రద్ధలో పాదరక్షల నియమం గమనించ తగినది. బయట తిరిగే పాదరక్షలు ఇంటిలోకి తేకుండా బయట గుమ్మం వద్దవదిలి వేరే పాదరక్షలతో ఇంట్లో ప్రవేశిస్తారు. ఇంట్లో తిరిగే పాదరక్షలను బాత్‌రూంకు వాడరు. అవివేక. ఈ నియమం ప్రకారం వారు అతిధులకు కూడా వారే పాదరక్షలు ఏర్పాటుచేస్తారు. హోటల్సులో పాదరక్షలు నైట్ డ్రస్సులు ఎవరిగదుల్లో వారికి రెడిగా వుంటాయి

వేదాంత సొసైటీలోని వారు మన వంటలు నేర్చుకోవాలని ఉబలాటపడగా కొన్ని వంటలు చేసి చూపించాము. వారెక్కువ సముద్రంలో దొరికే జలచరాల మాంసం తింటారు. రైస్ బాగానే వాడుతారు మా గుంపులోని శాకాహారులకు



Bensons-2141 TEL